ChimataMusic.com
Patha Patala Parnasala

# ప్రియతమా.. నా హృదయమా

చిత్రం: ప్రేమ (1989)

పాడినవారు: బాలు, చిత్ర

సంగీతం: ఇళయరాజా

గీత రచయిత: ఆచార్య ఆత్రేయ

---

పల్లవి:

ప్రియతమా.. నా హృదయమా
ప్రియతమా.. నా హృదయమా
ప్రేమకే ప్రతి రూపమా
ప్రేమకే ప్రతి రూపమా
నా గుండెలో నిండిన గానమా
నను మనిషిగా చేసిన త్యాగమా

ChimataMusic.com
Patha Patala Parnasala

ప్రియతమా.. నా హృదయమా
ప్రేమకే ప్రతి రూపమా

చరణం 1:

శిలలాంటి నాకు జీవాన్ని పోసి..
కలలాంటి బ్రతుకు కళతోటి నింపి
వలపన్న తీపి తొలిసారి చూపి
ఎదలోని సెగలు అడుగంట మాపి
నులివెచ్చనైన ఓదార్పు నీవై
శృతి లయ లాగా జత చేరినావు
నువులేని నన్ను ఊహించలేను.. నా వేదనంతా నివేదించలేను
అమరం.. అఖిలం.. మన ప్రేమా..ఆఆ..అ..అ

ప్రియతమా.. నా హృదయమా

లా.. ల ల ల ల లా లా ల .. లా లా

ల ల ల ల లా లా ల .. లా లా

లా ల లా లా ల.. లా ల లా లా ల.. లా లా

లా ల లా లా ల.. లా ల లా ల లా లా

<u>చరణం 2:</u>

నీ పెదవి పైన వెలుగారనీకు

నీ కనులలోనా తడి చేరనీకు..

నీ కన్నీటి చుక్కే మున్నీరు నాకు

అది వెల్లువల్లే నను ముంచనీకు

ఏ కారుమబ్బు ఎటు కమ్ముకున్నా..

మహా సాగరాలే నిను మింగుతున్నా

ఈ జన్మలోనా ఎడబాటు లేదు

పది జన్మలైనా ముడే వీడిపోదు

అమరం.. అఖిలం.. మన ప్రేమా..ఆఆ..అ..అ

ChimataMusic.com
Patha Patala Parnasala

ప్రియతమా.. నా హృదయమా

ప్రియతమా.. నా హృదయమా

ప్రేమకే ప్రతి రూపమా

ప్రేమకే ప్రతి రూపమా

నా గుండెలో నిండిన గానమా

నను మనిషిగా చేసిన త్యాగమా

ప్రియతమా.. నా హృదయమా.. ప్రేమకే ప్రతి రూపమా

ప్రియతమా.. నా హృదయమా.. ప్రేమకే ప్రతి రూ...పమా